# సహాయపడు అదే నిన్నుకాపాడుతుంది

ఒకానొక సమయంలో పాండవుల ఇంద్రప్రస్థ నగరానికి ఒకసారి శ్రీకృష్ణుడు వచ్చాడు. అంతఃపుర ప్రాంగణంలోను తామరకొలనులో పాండవులు, శ్రీకృష్ణుడు తనివితీరా స్నానంచేశారు.

ద్రౌపది, రుక్మిణి, సత్యభామ, సుభద్ర తదితర స్త్రీ మూర్తులు కొలను ఒడ్డునకూర్చుని, ఆ బావా బావమరదుల జలక్రీడ వీక్షించసాగారు.

అంతలో మధ్యాహ్న సమయమయ్యేసరికి అందరూ గట్టుకు చేరుకున్నారు. ఒక్క శ్రీకృష్ణ పరమాత్మ తప్ప. గొంతులోతు నీళ్ళల్లో నిలుచు కృష్ణున్నిచూసి ధర్మరాజు కృష్ణా... భోజన వేళయ్యింది. మనకు వడ్డించడానికి స్త్రీలు ఎదురుచూస్తున్నారు. త్వరగా గట్టెక్కిరా అంట పిలిచాడు. అయినప్పటికీ కృష్ణుడు ఆ కొలనులో అలాగే నిలబడ్డాడు. భీమార్జున నకుల సహదేవులు పిలిచినప్పటికీ కృష్ణుడిలో చలన లేదు. కృష్ణుని చర్య వెనుక గలకారణం ఎవరికీ అర్థం కాలేదు. కాని విషయాన్ని అర్థంచేసుకున్న ద్రౌపది వెంటనే తన చీర చెంగుని చిం చుట్టగా చుట్టి కృష్ణుని వైపు విసిరేసింది. జలకాలాడుతున్నప్పుడు గోచిగుడ్డను పారేసుకున్న కృష్ణయ్య, ఆ కొలను ఒడ్డున ఆడవాళ్ళుండడంతో, గట్టుపైకి రావడానికి సిగ్గుతో అవస్థపడ్డాడు. ఆయనకు అలాంటి అవస్థ ఎందుకు వచ్చిందో తెలుసా? గోపకన్యల వస్త్రాలను దాచిపెట్టి, వాళ్ళను ఏడిపించిన దొంగకదా... సాక్షాత్తు భగవంతుడైనా చెడుఫలితాన్ని ఇలా అనుభవించాల్సి వచ్చిందన్నమాట.



ద్రౌపది ఇచ్చిన వస్త్రంతో ఒడ్డుకు చేరుకున్న శ్రీకృష్ణుడు.. ద్రౌపదితో తల్లీ.. ఈరోజునాకు ఓమూరవస్త్రాన్ని ఇచ్చి నా గౌరవాన్ని కాపాడావు. తగిన సందర్భంవస్తే... నీకు కోటి చీరలను ఇచ్చి నీ గౌరవాన్ని కాపాడతానమ్మా... అంటూ ఆశీర్వదించాడు.

అలాగే వస్త్రాపహరణ సమయంలో ఆమె మానసంరక్షణచేసాడు.

అలాగే మనం చేసిన సాయం తగిన సమయంలో వెయ్యి రెట్లుగా, కోటి రెట్లుగా మనల్ని కాపాడుతుంది. అలాగే ఎదుటి వ్యక్తికి సాయం చేయడం మన కర్తవ్యమని మరవరాదు. అందుకు ఈ కథే ఉదాహరణ.

– డాక్టర్ ప్రతాప దక్షిణామూర్తి దీక్షితులు.